# అడల్ట్స్ ఓన్లీ కథ



# ప్రేమయాత్ర

షడ్రసోపేతమైన విందు భోజనం తాంబూల సేవనంతో పరిసమాప్తమైనట్టు ఉత్తేజకరమైన శృంగారపుటనుభవం కౌగిలింతలో సేదతీరటంతో ముగిసినట్టు... విమాన ప్రయాణాలలోనూ ఏసీ గదులలోనూ మొదలైన తమ హనీమూన్ ఇలా ఆ పల్లెటూరికి ఎడ్లబండి ప్రయాణంతో చివరి దశకి చేరుకోవడం వింతగానూ కొత్తగానూ అనిపిస్తోంది రాహుల్‌కి.

గతుకుల్లో పడినప్పుడు బండి చక్రం చేసే చప్పుళ్ళు, తలలూపుతూ పరిగెడుతున్న ఎడ్ల మెడలోని గంటలు చేసే శబ్దం, ఎడ్లని అదిలిస్తూ బండివాడు చేసే వింత శబ్దాలూ అన్నీ కలిసి అద్భుతమైన సంగీతంలా వినిపిస్తున్నాయి.

పచ్చని పంట పొలాల మీద అస్తమిస్తున్న సూర్యుడి ఎర్రటి కాంతి పడి వింతగా మెరుస్తున్నాయి.

అంతటి మండు వేసవిలో కూడా హాయిగా వీస్తున్న చల్లటి గాలి... ఆ గాలి మోసుకొస్తున్న మట్టివాసన...

అన్నీ ఎంతో మనోహరంగా వున్నట్టనిపిస్తున్నాయి.


అన్నింటినీ మించి ఎడ్లబండిలోంచి బయటికి చూస్తున్న ప్రియ కళ్లల్లో కనిపిస్తున్న అదోరకమైన మెరుపు...

కాశ్మీర్ లోయల అందాలని, నీలగిరి కొండల్లో ప్రకృతి సౌందర్యాన్ని చూసినప్పుడు కూడా అంతగా పరవశించలేదామె.

బండి కుదుపులకి అయాచితంగా తగులుతున్న ఆమె శరీరం తాలూకు స్పర్శని ఇష్టంగా అనుభవిస్తూ ఆమెకు మరింత దగ్గరగా జరిగి అన్నాడు-

''ఇక్కడెన్నాళ్లుండాలి మనం?''

''నాలుగు రోజులు'' చెప్పింది.




ఆకునూరి మురళీకృష్ణ



**శృంగార కథల పోటీలో బహుమతి అందుకున్న రచన**

''నాలుగు రోజులా? జస్ట్ అలా వెళ్లి ఇలా వచ్చెయ్యడమే అన్నావ్?'' గట్టిగా అరుస్తున్నట్టుగా అన్నాడు రాహుల్.

''ష్... నెమ్మదిగా.. బండి అబ్బాయి వింటాడు. నానమ్మ మనల్నే పదిరోజులుండేలా రమ్మంది. కనీసం నాలుగు రోజులైనా వుండకపోతే నానమ్మ తాతయ్యా ఫీలవుతారు''

## బిపాషాని రక్షించిన ఆటో వాలా!

**బిపాషా బసు సినిమాల్లోకి రాకముందు ఫ్యాషన్ షోల్లో పాల్గొనేది. ఓరోజు రాత్రిపూట ఆలస్యంగా ఇంటికి బయల్దేరిందిట. అల్లరి మూక ఒకటి ఆమెని వెంటాడేసరికి ఠక్కున ఓ ఆటోని ఎక్కేసి పోనీయ్‌మందిట బిపాషా. ఆ ఆటోవాలా గల్లీలు తిప్పుతూ, ఆ మూకను తప్పుదారి పట్టించి ఆమెని సురక్షితంగా ఇంటికి చేర్చాట్ట. అంతే కాదు, బిపాషా బ్యాగ్‌లోంచి చేతికందినంత డబ్బు తీసివ్వబోతే తన మీటర్ చార్జీయే తీసుకుని వెళ్లిపోయాట్ట ఆటోవాలా. ఆ తర్వాత మళ్లీ అతను తనకెప్పుడూ తారసపడలేదని కనిపిస్తే అతనికి కృతజ్ఞతలు చెప్పుకోవాలనిపిస్తుందని అంటుంది బిపాషా.**



''అన్యాయం... కొడైకెనాల్‌లో ఇంకో రెండు రోజులుందామంటే సెలవు లేదని గోలచేసి ఇక్కడ... ఈ పల్లెటూళ్లో నాలుగు రోజులుందామంటావా?'' ఆమె మీద మీదకి వస్తూ దెబ్బలాడుతున్నట్టుగా అన్నాడు.

అతనంత దగ్గరగా రావడంతో ప్రియ కంగారుగా అంది-

''దూరం... దూరం... ఎవరైనా చూస్తారు''

రాహుల్ ఆశ్చర్యంగా చూసాడామె వంక. ముంబయిలో బయలుదేరిన దగ్గరనుంచీ పక్కనెవరైనా వున్నారన్న స్పృహ కూడా లేకుండా స్వేచ్ఛగా తనతో చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ఆమేనా ఇలా అంటున్నదీ?

''చూడు రాహుల్... ఇది పల్లెటూరు. ఎంత భార్యాభర్తలమైనా నలుగురిలోనూ వున్నప్పుడు మన లిమిట్స్‌లో మనం వుండాలి. లేకపోతే అందరూ తలోటీ అనుకుంటారు'' నెమ్మదిగా ఇంగ్లీష్‌లో చెప్పింది బండి వాడికి అర్థం కాకూడదన్నట్టుగా.

రాహుల్ అయిష్టంగానే దూరం జరిగాడు.

ఆమె దూరం జరగమన్నకొద్దీ అతనికి దగ్గరవ్వాలన్న కోరిక పెరగసాగింది.

బండివాడికి వీళ్ల మాటలు అర్థంకాకపోయినా విషయం అర్థమైంది. వీళ్ల వైపొకసారి క్రీగంట చూసి ముసిముసిగా నవ్వుకున్నాడు.

ప్రియ ముఖం సిగ్గుతో ఎర్రబడింది.

సిగ్గు పడుతున్న ఆమె రాహుల్‌కి మరింత అందంగా కనిపించింది.

పొలం పనులు ముగించుకుని ఇంటికి వెళుతున్న కూలీలూ, రోడ్డు మీద నడుస్తున్న మనుషులు బండిలో వెళుతున్న వీళ్లని పరికించి చూడసాగారు.

కొంతమందైతే బండివాడ్నే అడగసాగారు ''ఎవర్రా?'' అని.

అందరూ తమనే చూస్తూండడంతో సిగ్గుపడి మరింత దూరం జరిగింది ప్రియ.

ఎవరూ చూడకుండా వెనక నుంచి చెయ్యి వేసి ఆమె నడుము ఒంపులో సుతారంగా నొక్కాడు రాహుల్.

అతనికిదో ఆటలా సరదాగా వుంది.

అంతలోనే మాధవయ్యగారి ఇంటి ముందు ఆగింది బండి.

పాతకాలం నాటి చిన్న డాబా ఇల్లు. చుట్టూ విశాలమైన ప్రాంగణంలో దట్టంగా పెరిగిన రకరకాల చెట్లు...

చక్కటి ఉద్యానవనం... మధ్యలో కుటీరంలా చిత్రకారుడు శ్రద్ధగా వేసిన తైలవర్ణ చిత్రంలా వున్న ఆ ఇంటిని ఆశ్చర్యంగా చూస్తూ బండి దిగాడు రాహుల్.

మాధవయ్య, రుక్మిణమ్మ సాదరంగా ఆహ్వానించారు వాళ్లని.

అప్పటికే సుమారు పాతికమంది జనం గుమిగూడారక్కడ వీళ్లని చూడడానికి.

అబ్బాయిగారూ.. అల్లుడుగారూ.. తమ్ముడుగారూ... అంటూ అంతా రకరకాల వరసలతో పిలుస్తూ కుశలప్రశ్నలు వేయసాగారు.

పనివాళ్లంతా ''దండాలయ్యగారూ'' అంటూ నమస్కారాలు చేసారు తెలియకపోయినా.

''ఇప్పుడే కదరా వచ్చారు... వాళ్లని కాసేపు బడలిక తీర్చుకోనివ్వండి. మళ్లీ మాట్లాడుకుందాం'' అంటూ అందర్నీ పంపేసి- ''ఈ ముసలాళ్లని చూడడం కోసం మా మనవరాలిని ఇంత దూరం తీసుకొచ్చావు బాబూ... చాలా సంతోషం'' అన్నాడు మాధవయ్య, కృతజ్ఞత నిండిన కళ్లతో.

రాహుల్ ప్రియ వంక అల్లరిగా చూశాడు.

''నేను తీసుకురావడమేమిటి? ఈ పది రోజుల్లోనూ మీ మనవరాలు తన అందాలకి నన్ను దాసుడ్ని చేసుకుని బానిసలా ఆడిస్తోంది. తనే నన్నిక్కడికి లాక్కుని వచ్చింది'' గుసగుసగా అన్నాడు ప్రియకి మాత్రమే వినపడేలా.

ప్రియ ముఖం సిగ్గుతో ఎర్రబడింది.

''లేవండి... లేచి స్నానాలు చేసి ఎంగిలి పడుదురుగానీ. ఎప్పుడనగా తిన్నారో ఏమో?'' అంది రుక్మిణమ్మ.

పెరట్లో బావి దగ్గర రెండు పెద్ద పెద్ద గంగాళాల్లో వేడినీళ్లు చన్నీళ్లు సిద్ధంగా వుంచారు.

''అదేంటి? బాత్‌రూం లేదా?'' ఆశ్చర్యంగా అన్నాడు రాహుల్ ఆ ఏర్పాట్లు చూసి.

''వుంది. కానీ ఇక్కడ మగాళ్లెవరూ బాత్‌రూముల్లో స్నానాలు చేయరు. హాయిగా ఆరుబయట నూతి గట్టుమీద చేస్తారు'' అంది ప్రియ.

''ఛ..ఛ.. అలా నేను స్నానం చెయ్యలేను'' అన్నాడు రాహుల్.

''పోనీ మీకు బాత్‌రూంలో నీళ్లు పెట్టించమంటారా? కాకపోతే ఇక్కడి వాళ్లు మీ గురించి వేరే రకంగా అనుకునే ప్రమాదం వుంది'' అల్లరిగా నవ్వుతూ అంది ప్రియ.

''అక్ఖర్లేదు...'' అన్నాడు రాహుల్ కంగారుగా.

వంటింట్లో నానమ్మతో కబుర్లు చెబుతూ మధ్య మధ్యలో ఏదో వంకతో బయటికి వచ్చి నూతి గట్టు మీద చిన్న తువ్వాలు కట్టుకుని అర్ధనగ్నంగా జలకాలాడుతున్న రాహుల్‌ని చూస్తూ చిలిపిగా నవ్వుతోంది ప్రియ.

''పోనీ నన్ను వీపు రుద్దమంటారా అయ్యగారూ?'' ఏదో పని మీద అటుగా వచ్చిన పనిమనిషి నూకాలు అంది.

''అక్కర్లేదు... నువ్వు నోర్మూసుకుని ఇక్కడ్నుంచి బయటికి నడు..'' కోపంగా అంది ప్రియ.

రాహుల్ నవ్వుకున్నాడు.

''ప్రియా! నువ్వీ విషయం గమనించావా? ఇక్కడ మగాళ్లకి బాత్రూమ్‌లే కాదు... ఇంకా చాలా చాలా లేవు. బెడ్‌రూంలో ఏసీ లేదు. హాల్లో టీవీ లేదు. కంప్యూటర్ లేదు. ఇంటర్నెట్ లేదు.. కనీసం మధ్య రాత్రిలో కరెంటు పోతే ఇన్వర్టర్ కూడా లేదు'' అన్నాడు రాహుల్ స్నానం చేసి వస్తూ.

''అవును...'' అంది ప్రియ.

''అదేమిటీ.. నాకు తెలిసి ఏ పల్లెటూరూ ఈ రోజుల్లో ఇంత వెనుకబడి లేదు... మీ తాతయ్య వాళ్లు మరీ అంత లేని వాళ్లు కూడా కాదు'' ఆశ్చర్యంగా అన్నాడు.

''లేక కాదు... సౌకర్యాలు అందుబాటులో లేక కాదు. ఇది మా నానమ్మ, తాతయ్యల జీవన విధానం. ఆ సౌకర్యాలన్నీ లేకపోవడం వెనుకబాటుతనం కాదని వాళ్ల అభిప్రాయం'' అంది ప్రియ.

''వాళ్ల అభిప్రాయాల సంగతి సరే... మన సంగతేంటి? ఈ మండు వేసవిలో ఉక్కపోతలో నువ్వు పక్కనుండగా... కనీసం బెడ్‌రూంలో ఏసీ కూడా లేకుండా ఎలా గడపడం? అసలే వచ్చిన దగ్గరనుంచీ పల్లెటూరు గాడిద గుడ్డూ అంటూ నన్ను తప్పించుకుని ఊరిస్తూ తిరుగుతున్నావు'' అసహనంగా అన్నాడు ఆమె నడుం చుట్టూ చేతులు వేస్తూ.

''ప్లీజ్.. నాకోసం ఒక్క నాలుగు రోజులు ఓపిక పట్టు రాహుల్'' అతన్ని నెమ్మదిగా విడిపించుకుంటూ అంది.

''నాలుగు రోజులా... నా వల్ల కాదు. రేపే మనమిక్కడ నుంచి ప్రయాణమవుతున్నాం'' చెప్పేసాడు రాహుల్.

★ ★ ★


స్నానం చేసి నానమ్మ కొనిచ్చిన కొత్త కాటన్ చీర కట్టుకుంది ప్రియ. అలవాటు లేని చీరకట్టు ఆమెకి కొత్తగానూ చూసే వాళ్లకి ముద్దొచ్చేట్టుగానూ వుంది.

దొడ్లో పూసిన మల్లెపూలన్నీ కోసి, బారెడు దండ కట్టి ఆమె జడలో పెట్టింది నూకాలు.

రాహుల్ కళ్లకామె కొత్త అందంతో కనిపించసాగింది. కనిపించినప్పుడల్లా కొరుక్కుతినేసేలా చూడసాగాడు. కానీ ఆమె అతని పక్కన పట్టుమని పది నిమిషాలు కూడా కూర్చోవడానికి కుదరడం లేదు. ఎవరెవరో బంధువులూ స్నేహితులూ వస్తూనే వున్నారు. ఏదేదో మాట్లాడుతూనే వున్నారు.

రాహుల్‌కి అసహనం పెరిగిపోసాగింది.

ఇన్నాళ్లూ ఏకాంత వాసంలో హాయిగా గడిపారు. ఇప్పుడీ పల్లెటూరు వచ్చి అనవసరంగా ఇలా ఇరుక్కుపోయారు...



అతనికి ప్రియ మీద పీకలదాకా కోపం ముంచుకొచ్చింది.

★ ★ ★

రాత్రి భోజనాలయ్యాయి.

పీట మీద కూర్చుని అరిటాకులో భోజనం చెయ్యడం కొంచెం కష్టంగానే వున్నా పది రోజుల నుంచీ ప్రయాణాల్లో సరైన భోజనం లేకపోవడంతో బాగా ఆకలనిపించి సుష్టుగా తినేసాడు రాహుల్.

వండినవన్నీ మామూలు పదార్థాలే అయినా వాటిల్లో ఎక్కడి నుంచి వచ్చిందో తెలియని కొత్త రుచి.

ప్రియకీ రాహుల్‌కీ పక్కలు ఆరుబయట పెరట్లో వేయించింది రుక్మిణమ్మ.

సన్నజాజి పందిరి కింద నవారు మంచం వేయించి, దాని మీద మెత్తని బూరుగు దూది పరుపు, తెల్లని నూలు దుప్పట్లు దిండ్లు వేయించింది.

## హిందీ 'చంద్రముఖి'

**గత ఏడాది తెలుగు తమిళ భాషల్లో సంచలన విజయం సాధించిన 'చంద్రముఖి' హిందీ వెర్షన్ నిర్మాణం త్వరలోనే జరగనుంది. ఇందులో 'చంద్రముఖి' పాత్రకి విద్యాబాలన్ ఎంపికైంది. 'పరిణీత' సినిమాతో ఝుమ్మంటూ బాలీవుడ్‌ని ఆకట్టుకున్న ఈ దక్షిణాది అమ్మాయి 'చంద్రముఖి'తో మరెంత ఆకట్టుకుంటుందో చూడాలి! రజనీ కాంత్ ధరించిన పాత్రకి గాను అక్షయ్ కుమార్‌ని పరిశీలిస్తున్నారు దర్శకనిర్మాతలు.**

పక్కనే వున్న రాతి చప్టామీద మరచెంబుతో నీళ్లూ వెదురు బుట్టలో పళ్లూ పెట్టించింది.

ఆ ఏర్పాటు చూడడానికే ఎంతో రొమాంటిక్‌గా వున్నట్టు అనిపించింది రాహుల్‌కి. హాయిగా మంచం మీద వాలిపోయి ఆకాశంలోకి చూస్తూ ప్రియ కోసం ఎదురుచూడసాగాడు.

విదియ నాటి చంద్రుడు వెన్నెల చల్లగా కురిపిస్తున్నాడు.

గాలి యెదలో ఎగిసిపడే కోరికలా వుండి వుండి మెల్లగా వీస్తోంది.

చాలాసేపటికి వచ్చింది ప్రియ.

ఆమెతోపాటే మరుమల్లెల పరిమళం, ఆమె చీరని అంటిపెట్టుకుని వున్న మంచి గంధపు అత్తరు సువాసనా వచ్చి అతన్ని ఉక్కి-

రిబిక్కిరి చేసేసాయి.

ఎన్నాళ్ళ విరహవేదననో భరిస్తున్నట్టుగా ఆమె రాగానే బలంగా కౌగిలించుకున్నాడు రాహుల్.


''ఇప్పుడిక్కడికెవరూ రారుకదా?'' అన్నాడు కొంచెం భయంగా.

''ఒకసారి పెరటి తలుపు వేసేసామంటే ఇటువైపెవరూ కన్నెత్తి కూడా చూడరు'' నవ్వుతూ అంది.

''వాళ్ళ జీవన విధానం మాటెలా వున్నా... మన జీవన విధానం గురించి మీ నానమ్మకి బానే అవగాహన వున్నట్టుంది. మంచి ఏర్పాటే చేసారు'' అన్నాడు రాహుల్ తనూ నవ్వుతూ.

''నిన్నూ...'' అంటూ అతని వీపు మీద అల్లరిగా గిచ్చింది ప్రియ.

ఆమె మెడ ఒంపులో ముఖం దాచుకుని ఆమెని మరింత బలంగా హత్తుకున్నాడు తన కేసి.



ఆమె జడలోని మల్లెల పరిమళం అతని కోరి కని మరింత రెచ్చగొట్టింది.

ఆమె అంగాంగమూ తన శరీరంతో రాసుకుని కోరికని రాజేస్తుంటే అతను ఆ నవారు మంచానికి కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.

ఆమె ఒంటి మీద ఒక్కో ఆచ్ఛాదననీ తొల గిస్తూ తను కూడా పూర్తిగా వివస్త్రుడయ్యాడు.

''ఆకాశంలోంచి చందమామ చూస్తు న్నాడు... నాకు సిగ్గుగా వుంది బాబూ'' అందామె అతని ఛాతీలో ముఖం దాచుకుంటూ.

''నీకు అడ్డుగా నేనున్నానుగా... సిగ్గెందుకు?''

''మరి నీకు సిగ్గు లేదా?''

''ఈ ఊళ్లో ఆరుబయట మగాళ్లు సిగ్గు పడ కూడదని నువ్వేగా చెప్పావు?'' నవ్వుతూ అన్నాడ తను ఆమె మీదకి ఒరిగిపోతూ.

''ఛీ...'' నవ్వుతూ దుప్పటి తమ మీదకి లాక్కుంది ఆమె.

నూలు దుప్పటి జలతారు మబ్బులా వాళ్లమీద వాలిపోయింది.

అప్పటిదాకా సిగ్గులేకుండా చూసేస్తున్నందుకు సన్నజాజి తీగ సిగ్గుపడింది.

★ ★ ★

''ఇవాళ బయలుదేరుతామని నానమ్మకి చెప్పే స్తున్నాను'' మర్నాడు ఉదయం అంది ప్రియ.

''వద్దులే... ఇంకో నాలుగు రోజులుందాం. ఆవిడేమైనా ఫీలవుతారేమో'' అన్నాడు రాహుల్.

''ఆవిడ ఫీలవుతుందనా... లేక...'' అంటూ నవ్వింది.

''నిన్న రాత్రి సన్నజాజి పందిరికి పట్టిన అదృ ష్టానికి పెరట్లో మల్లెతీగా, సంపెంగ చెట్టూ కుళ్లు కుంటున్నాయిట. పాపం వాటికి కూడా ఒక అవ కాశం ఇచ్చి చూద్దాం అని'' అల్లరిగా అన్నాడు.

నాలుగు రోజులనుకున్నది వారం రోజులు ఉండిపోయారు.

రోజూ పగలంతా పొలం గట్లమీద, మామిడి తోపుల్లోనూ షికార్లు. సాయంత్రం గోదారి ఒడ్డున ఇసుక తిన్నెల మీద కూర్చుని కబుర్లు చెప్పుకోవడం, రుక్మిణమ్మగారి చేతి కమ్మని భోజనం, రాత్రి వెన్నెల్లో అద్భుతమైన అనుభవా లతో వాళ్లకి కాలం ఎలా గడిచిందో తెలియ కుండా అయిపోయింది.

అన్నింటినీ మించి మాధవయ్య, రుక్మిణ మ్మల ఆదరణ, ఆప్యాయత!

అసలు వాళ్లని చూస్తుంటేనే ఎంతో ఆశ్చర్యం గానూ అద్భుతంగానూ అనిపిస్తూ వుంటుంది.

ఈ వయసులో కూడా వాళ్లిద్దరూ కొత్త దంపతుల్లా ఎప్పుడు ఖాళీ దొరికినా కబుర్లు చెప్పుకుంటూ కనిపిస్తారు.

పగలూ రాత్రీ ఇద్దరూ కలిసే భోజనం చేస్తారు.

ఆయన పెరట్లో పండిన కూరగాయలూ, రోట్లో రుబ్బిన పచ్చళ్లూ తప్ప తినడు. అందుకే ఆధునిక పరికరాలు ఉపయోగించకుండా ఓపిగ్గా ఆయనకిష్టమైనట్టు వంట చేసి పెడుతుందామె.

ఇంట్లో ఇద్దరూ కూర్చుని రేడియో వింటారు.

రామాయణ, భాగవతాలే కాక ప్రబంధ కావ్యాలు కూడా రోజూ మధ్యాహ్నం పూట వ్యాఖ్యానాలు చేసుకుంటూ ఒకరికొకరు చదివి వినిపించుకుంటూ వుంటారు.

'ఏకాంతం' విలువ తెలిసిన వాళ్లు కనుక వీళ్లకి ఏకాంతం కల్పించడానికి రకరకాల పద్ధతులను ప్రయోగించేవాళ్లు!

అంతకు ముందు తిరిగిన హనీమూన్ స్పాట్‌ల కన్నా ఈ పల్లెటూరే బావున్నట్టనిపిస్తోంది ప్రియకీ రాహుల్‌కీ.

ఆ ఊరు వదిలి వెళ్లాలంటే బాధగా అనిపి స్తోంది.

''నానమ్మా... హనీమూన్ కోసం ఎంతో డబ్బు ఖర్చు చేసి ఎన్నో ఊళ్లు తిరిగాం. బాగా ఎంజాయ్ చేసామనుకున్నాం. కానీ ఇక్కడ మేం పొందిన ఆనందంతో పోలిస్తే అదంతా పేలవంగా వున్నట్టు అనిపిస్తోంది'' అంది ప్రియ రుక్మిణ మ్మతో బయలుదేరే రోజు.

రుక్మిణమ్మ నవ్వింది.

''మీ తాతయ్య ఎప్పుడూ అంటూ వుంటారు... సంతోషం అనేది కేవలం డబ్బు లోనూ సౌకర్యాలలోనూ వుందనుకోవడం పొర పాటు. ఎన్నో ఆనందాలని భగవంతుడు మనిషి కింకా ఉచితంగానే ఇస్తున్నాడు. ఆ విషయాన్ని విస్మరించి మనం ఏదేదో ఊహించుకుంటూ సహజత్వాన్ని వీడి కృత్రిమత్వం వైపు పరుగులు తీస్తుంటాం అని''

''నిజమే!'' అంది ప్రియ.

''ప్రియా! మరొక్క విషయం...'' నెమ్మదిగా అందామె... ''శృంగారం, భార్యాభర్తల బంధం కూడా ప్రకృతిలాగే మనిషికి భగవంతుడు ఉచి తంగా అందించే ఆనందాలే. వాటిలోని సహజ త్వాన్ని కోల్పోకుండా ఎప్పటికప్పుడు కాపాడుకో గలిగితేనే హనీమూన్‌తో మొదలైన మీ ప్రేమ యాత్ర జీవిత చరమాంకం వరకూ కొనసాగు తుంది. గుర్తుపెట్టుకో!''

''థాంక్యూ నానమ్మా!'' అంది ప్రియ ఆమె చేతుల్ని పట్టుకుని.

అనుకోకుండా ఆ సంభాషణని విన్న రాహుల్‌కి ఆ వృద్ధ దంపతుల జీవన విధానం అప్పుడు పూర్తిగా అర్థమైంది. వాళ్ల సంతోషం వెనుక వున్న రహస్యం కూడా అర్థమై చిన్నగా నవ్వుకున్నాడు.

☆

## 30 కోట్ల 'దశావతారం'

**కమల్ హాసన్ పది పాత్రల్ని పోషిస్తున్న 'దశావతారం' తమిళ చిత్రం ఆరంభం నుంచే సంచలనం సృష్టిస్తోంది. 'అపరిచితుడు' (అన్నియన్) తమిళ చిత్రాన్ని నిర్మించిన ఆస్కార్ రవిచంద్రన్ ఈ 'దశావతారం' నిర్మిస్తున్నాడు. 30 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతోందిట. ఇందులో మేజర్ షేర్‌ని విదేశీ ప్రదర్శన హక్కుల ద్వారానే సంపాదించుకోవాలనేది నిర్మాత ప్లాన్. అదే సమయంలో రజనీకాంత్ 'శివాజీ' కూడా విడుదలకు సిద్ధమవుతోందిట.**